APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 12 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 184 | పేజీలు : 12 | వెల : 5/-



## ఎల్‌బీ స్టేడియంలో 15న ఇఫ్తార్ విందు

2 లో..



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సిఎం రేవంత్ తదితరులు హాజరు

2 లో..

# అహో‌ం బిర్లా!



- లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం
- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదీర్ఘ చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారం వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారం నాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా

మిగతా 2వ పేజీలో..

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

- తృణమూల్ కాంగ్రెస్ తీర్మానం..180 మంది సంతకాలు

2 లో..





### పిరాయింపు ఎమ్మెల్యేలకు

# స్పీకర్ గడ్డం భిక్ష!

- ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే
- కడియం, దానంకు క్లీన్‌చిట్
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవన్న శాసన సభాపతి
- తుది తీర్పుఇచ్చిన స్పీకర్ ప్రసాద్
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో తుది విచారణ



**హైదరాబాద్, నీలగిరివార్త :** పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో..



## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్

2 లో..

## అంబేడ్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగం

- స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





### ప్రజాస్వామ్యంపై

## బహిరంగ దాడి

**కడియం, దానంకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసన సభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే

మిగతా 2వ పేజీలో..

### హైదరాబాద్ నుంచి

# జిల్లా కేంద్రాలకు రింగ్‌రోడ్డు

- ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి
- 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి చేయాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్‌వర్క్‌ను అభివృద్ధి

మిగతా 2వ పేజీలో..



### తెలంగాణలో

## రైతు డిస్కం

- వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు
- తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్
- సీఎండీగా ముషారఫ్ అలీ ఫరూఖీ

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న

మిగతా 2వ పేజీలో..

# యుద్ధంపై రాజకీయాలా?

- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకొస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోదీ గాటు విమర్శలు



**తిరువనంతపురం, నీలగిరివార్త :** ప్రతిపక్ష కాంగ్రెస్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం


మిగతా 2వ పేజీలో..



## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

2 లో..




## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

- 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

2 లో..

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డిచే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి



**ఖమ్మం, నీలగిరివార్త :** కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు

మిగతా 2వ పేజీలో..

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- భవిష్యత్‌లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, నీలగిరివార్త :** సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు- ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ

మిగతా 2వ పేజీలో..





## స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

- ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలు
- ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అధికారులతో మంత్రి దామోదర సమీక్ష

2 లో..

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

## రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు.

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

## 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

**లాస్ ఏంజిల్స్ :** ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు. రాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలిసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. 98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు.

# ఎల్‌బీ స్టేడియంలో 15న ఇఫ్తార్ విందు

**హైదరాబాద్, నీలగిరివార్త :** రంజాన్ ఇఫ్తార్ ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టి నిర్దేశించిన సమయానికి అందించాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 15న ఎల్‌బీ స్టేడియంలో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలతో కలిసి మంత్రి వివిధ శాఖల అధికారులతో ఎల్‌బీ స్టేడియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది తన మొదటి రంజాన్ దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమమని, దీనిని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో రైతు డిస్కం

మొదటిపేజీ తరువాయి..

టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు.

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు.

# యుద్ధంపై రాజకీయాలా?

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని మోదీ అన్నారు.

# అహో౦ బిర్లా!

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ

మొదటిపేజీ తరువాయి..

చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు. వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు.

# స్వయం సహాయక మహిళలకు ఆరోగ్య పరీక్షలు

- ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలు
- ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అధికారులతో మంత్రి దామోదర సమీక్ష

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ వెల్‌నెస్ ప్రొఫైలింగ్ ప్రోగ్రామ్ అమలులో అలసత్వం వహించవద్దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన ఈ బృహత్తర కార్యక్రమ పురోగతి, అమలు తీరుపై బుధవారం ఆయన సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటేరియట్ నుంచి ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తూ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈఓ ఉదయ్



కుమార్ పాల్గొనగా.. సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ సహా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. టెస్టుల కోసం గ్రామాల నుంచి మహిళలను హాస్పిటల్స్‌కు తీసుకురావడానికి, పరీక్షల అనంతరం వారిని తిరిగి సురక్షితంగా ఇళ్ల వద్ద దింపడానికి వాహనాలను సమకూర్చాలని సెర్ఫ్ అధికారులకు సూచించారు. హాస్పిటల్స్‌లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎక్కువసేపు వేచి ఉండే అవసరం లేకుండా అవసరమైన మేర డాక్టర్లు, సిబ్బందిని అందుబాటులోకి ఉంచుకోవాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. కుర్చీలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. ఒకేరోజు ఎక్కువ మందిని హాస్పిటల్‌కు తరలించి, వారికి ఇబ్బంది కలిగించొద్దన్నారు. ఒక పద్ధతి ప్రకారం షెడ్యూల్ మెయింటేయిన్ చేయాలని సూచించారు. స్క్రీనింగ్‌లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తేలితే, వారికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చికిత్స ప్రారంభించాలన్నారు. స్క్రీనింగ్ జరిగే అన్ని హాస్పిటళ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లలో అవసరమైన మేర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. మహిళల నుంచి రక్త నమూనాల సేకరణ మొదలుకొని.. వాటిని ల్యాబ్‌లకు చేర్చే వరకు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, సాంపిల్స్ దెబ్బతినకుండా పక్కాగా కోల్డ్ చైన్ ప్రోటోకాల్స్ మెయింటైన్ చేయాలన్నారు. ల్యాబ్‌లో నమూనాల వివరాలు (డేటా) ఎంటర్ చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి హెచ్చరించారు.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- సోషల్‌మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామిక ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతి పెద్ద ఒప్పందంగా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును



ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించ తలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి.

# స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

## ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్‌పై బండి సంజయ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

కడియం శ్రీహరి, దానం నాగేందర్ లపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో.. శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేయడం అంత కంటే పాపమని బండి వ్యాఖ్యానించారు. శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్



కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

# అంబేడ్కర్ రాజ్యాంగం కాదు..కాంగ్రెస్ రాజ్యాంగం

- స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది అంబేద్కర్ రాజ్యాంగం కాదు.. కాంగ్రెస్ రాజ్యాంగమని నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ద్వంద్వ నీతికి స్పీకర్ తీర్పు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును కాలరాసి కాంగ్రెస్ ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ టికెట్ మీద ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్, కూతుర్ని కాంగ్రెస్ ఎంపీగా



పోటీ చేయించి, కండువా వేసుకుని తిరిగి చేతి గుర్తుకు ఓటేయమని కోరిన కడియం శ్రీహరికి క్లీన్‌చిట్ ఇవ్వడం కాంగ్రెస్ మార్క్ రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలును గాలికి వదిలేయడమే కాదు.. రాజ్యాంగాన్ని కూడా గాలికి వదిలేశాడని నిరంజన్ రెడ్డి విమర్శించారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్‌పై అభిసంశన

## తృణమూల్ కాంగ్రెస్ తీర్మానం..180 మంది సంతకాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంటు రెండో దఫా బడ్జెట్ సమావేశాలు మరో సారి వేడెక్కనున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టనుంది. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన 180 మంది ఎంపీలు ఇందుకు సంబంధించిన నోటీసుపై సంతకాలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరిలో 120 మంది లోక్‌సభ ఎంపీలు, 60 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ప్రతిపాదిత అభిశంసన తీర్మానంలో సీఈసీపై తృణమూల్ కాంగ్రెస్ పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా చేశారనేది ఆయనపై మొదటి ఆరోపణ. మార్చి 10వ తేదీన సమావేశమయ్యేందుకు ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన టీఎంసీ నేతల పట్ల సీఈసీ అనుచితంగా ప్రవర్తించారనేది రెండో ఆరోపణ. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేశారనేది మూడో ఆరోపణ. అభిశంసన తీర్మానాన్ని ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టాలని, ఈనెల 12న కానీ, 13న కానీ నోటీసు విపక్ష కూటమి తీర్మానాన్ని ఆమోదించినట్లయితే అభిశంసన ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కొంటున్న తొలి సీఈసీ కూడా జ్ఞానేశ్ కుమార్ అవుతారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి


మొదటిపేజీ తరువాయి..



ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

# పిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం భిక్ష!

మొదటిపేజీ తరువాయి..





పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటిం చారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరికు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

# హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రాలకు రింగ్‌రోడ్డు

మొదటిపేజీ తరువాయి..

చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## బాలికల పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 11:**

విద్యా సంవత్సరశీ ముగుస్తునందున,10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఉపన్యాసాలు,కవితలు అందరిని అలరించాయి.స్వయం పాలన రోజు ఉన్నత అధికారుల పాత్రలు పోషించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవరెడ్డిలు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి బాల్యం తిరిగిరానిదని,పాఠశాల వయస్సులో లభించే స్నేహం జీవితాంతం ఉంటుందని,పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి అన్నారు.పదవ తరగతి విద్యార్థినులు పాఠశాలను, ఉపాధ్యాయులను వదిలి వెళ్తున్నందున దుఃఖం ఆపుకోలేక ఉపాధ్యాయులను పట్టుకొని బోరున ఏడ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమయ్య, మల్లేశం, రాజప్ప,పాషామియా,వెంకటేశం, శ్రీకాంత్,అలివేలు, శశికళ, అనురాధ, భాగ్యమ్మ, జ్ఞానమంజరి, కవిత, నిర్మల, సౌమ్య, అనిత, శ్రీలత, గౌరమ్మ, పెంటమ్మ,సామ్కి పుత్లబాయ్, అస్ర మహమ్మదీ,సమ్రీన్, సుజాత, సబితా, దివ్య, రాధిక, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 11:**

ప్రాథమిక పాఠశాల అనంతసాగర్ లో నేడు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించనైనది కలెక్టర్ గా అభిలాష్, విద్యాధికారిగా అనిల్, మండల విద్యాధికారిగా రాకేష్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలుగా హర్షిత, ఉపాధ్యాయులుగా నైనా, సాయి సుచిత్ రెడ్డి, అక్షయ్, మనోహర్, సతీష్, అమూల్య, అఖిలేష్, భీమ్రావు సాయి విగ్నేష్, రిశ్వంత్ లు వ్యవహరించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగు భాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్, దుర్గం పండరి, గంగా మోహన్, ఉన్నత పాఠశాల బృందం సాయిలు, గోవింద్, కిష్టయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ రాథోడ్, పరశురాం, శంకర్రావు గారు విద్యార్థులకు మెమొంటోలు అందజేసి అభినందించనైనది ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రదర్శించనైనది గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల కార్యక్రమాలను తిలపించి అభినందనలు తెలియజేశారు.




## మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి"

- బి ఆర్ టి యు . వికారాబాద్ జిల్లాఅధ్యక్షులు లిటైగర్ కృష్ణయ్య.

**తాండూరు నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం. (బి.ఆర్.టి.యు అనుబంధం)లి జిల్లా అధ్యక్షురాలు. మంజుల కార్యదర్శి అనిత లు డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను చెల్లించే వరకు విధులు బహిష్కరిస్తున్నామని తెలియజేశారు, నేడు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని పీహెచ్సీలల్లో , అలాగే, ప్రతి జిల్లా బియ్యం హెచ్ ఓ ,హెచ్ ఓ కు వినతి పత్రాలు ఇవ్వాలనే పిలుపులో భాగంగా, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డిఎం & హెచ్ ఓ కార్యాలయ సూపరింటెండెంట్ లు, ఎం. నర్సింలు, నస్రీన్ సుల్తానా, డి పి హెచ్ ఎన్ దీపారాణి . గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు నెలకు 18000 /- రూ,జీతం చెల్లిస్తామని, ప్రమాద బీమా పథకం వర్తింప జేస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి, అధికారం వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న, నేటికీ రూ .18000/- జీతాన్ని చెల్లించడం లేదని విమర్శించారు. జీతాలు చెల్లించాలని, ప్రభుత్వాన్ని అడిగితే బడ్జెట్ లేదని. నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారు అని విమర్శించారు. జీతాలు లేకుండా ఆశా కార్యకర్తలు వారి, వారి, కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ? పిల్లల ఫీజులు ఎలా? కడతారని ,ఇంటి అద్దెలు ఎలా? కడతారని, ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆశా లకు జీతాలు పెంచి, వారినియు గుర్తించి, సక్రమంగా నెల నేల జీతాలు ఇచ్చే వారని గుర్తు చేశారు ప్రస్తుతం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కార్మిక వర్గాన్ని, ఉద్యోగుల్ని, ఇచ్చిన మాట తప్పి ఘోరంగా మోసం చేస్తుందని, విమర్శించారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గానికి, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. పి హెచ్ సి లల్లో మెడికల్ ఆఫీసర్లు, నర్సులు, ఆశలపై వేధింపులు ఆపాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించే వరకు ఆశా వర్కర్లు విధులు నిర్వహించాకూడదని, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి, అనిత, జ్యోతి, బి.అనిత, అమృత, గంగమ్మ, అనసూయ, సునీత, వెంకటమ్మ, రంజిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. .టైగర్ కృష్ణయ్య (బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు) 2. మంజుల. (అధ్యక్షురాలు)3. అనిత (కార్యదర్శి)తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశా కార్యకర్తల సంఘం (బి ఆర్ టి యు అనుబంధం) వికారాబాద్ జిల్లా కమిటి లు



### డిసెంబర్ 9 న ముఖ్యమంత్రి చేతుల మీదుగా

# గృహ ప్రవేశాలు జరుపుకోవాలి

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల
- దళారులకు చెక్ పెడుతూ అర్హులకు అండగా నిలిచిన ప్రభుత్వం
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు
- 311 మందికి భూదాన్ భూమిలో భూమి పట్టాతో పాటు ఇందిరమ్మ ఇండ్లు
- 101 మంది అర్హులకు వారి సొంతూర్లలో ఇందిరమ్మ ఇండ్లు
- యుద్ధ ప్రాతిపదికన మౌళిక వసతుల కల్పన పనులు
- దళారుల నుంచి బాధితులకు డబ్బు వసూలు చేసి అందిస్తాం
- వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 11:**

డిసెంబర్ 9 న సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా వెలుగుమట్ల భూదాన్ భూముల లబ్ధిదారులు సామూహిక గృహప్రవేశం జరుపుకోవాలని, ఆ దిశగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపడుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులు వెలుగుమట్ల భూ నిర్వాసితుల్లో అర్హులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇండ్లు ఉండాలని నిర్ణయం తీసుకుని తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హౌసింగ్ శాఖ ద్వారా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామన్నారు. ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేస్తుందని తెలిపారు. పేదలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంత మంది కావాలని బురద చల్లుతున్నారని తెలిపారు. పేదల నిస్సహాయత ఆసరాగా తీసుకొని సమాంతరమైన వ్యవస్థ ఏర్పాటు చేసి త్రాగునీరు, బడి, విద్యుత్ సదుపాయం వంటి సౌకర్యాలు లేకుండా పేదలు భయం లోనే బ్రతికేలా విష వలయం పన్నారని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం నేడు పట్టాలు అందిస్తుందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొంతమంది కావాలని దురుద్దేశంతో సామాజిక మాధ్యమాలలో విష ప్రచారం చేస్తున్నారని, ఎవరు ఏం ప్రచారం చేసిన పేదలకు న్యాయం జరగాలనీ అంతిమ లక్ష్యాన్ని సాధించే దిశగా తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రభుత్వాన్ని విమర్శించారు అనే పట్టింపులు లేకుండా అర్హులైన 412 మంది నిరుపేద కుటుంబా లకు ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లను నేడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదలను అనేకమంది అనేకసార్లు వచ్చి బెదిరించే వారని, భయాందోళనల మధ్య గతంలో వారు గడిపారని, ఆ పరిస్థితికి నేడు ప్రజా ప్రభుత్వం స్వస్తి పలికిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన పట్టాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమం గురువారం జరుపుకోవాలని ఆయన సూచించారు. డిసెంబర్ 9 న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర మౌళిక వసతులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించు కోవాలన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ ను పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేసిన ప్రతిపక్షాలు ప్రశ్నించడం హాస్యాస్పదమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత తమకు ఉందా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు. పేదల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసిన ప్రతి ఒక్కరికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, ప్రతి ఒక్క రూపాయి నిందితుల నుంచి వసూలు చేసి బాధితులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధమయ్యే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తుందని తెలిపారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో పేదలకు పంచగా మిగిలిన భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, స్కూల్స్ పక్క భవనాలకు ఆ స్థలం ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వెలుగుమట్ల లబ్ధిదారులు నేటి నుంచి నిర్భయంగా ఉండాలని, మోడల్ కాలనీగా తయారు చేసి అందించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 1, 2026 నాడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలైన లబ్దిదారులకు సీఎం, కేబినెట్ సహచరుల సహకారంతో 311 మంది ఇంటి స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రం, సొంత ఊరిలో స్థలం ఉన్న మరో 101 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఎటువంటి భేషజాలు లేకుండా ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేతలు జరిగిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చారని మంత్రి ఎద్దేవా చేశారు. 2023 జూలై నెలలో ఎన్నికల కంటే ముందు వెలుగు మట్ల ప్రాంతంలో కూల్చివేతలకు గత ప్రభుత్వం పాల్పడింది వాస్తవం కాదా, 9 సంవత్సరాలుగా పేదలు ఎటువంటి వసతులు లేకుండా నివసిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు తప్ప ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని తెలిపారు. గత పాలకులకు విశాల హృదయం లేదని, తమ ప్రభుత్వం ప్రజల కష్టాలను చూసి చలించి నేడు పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షానికి లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులు మా ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, అనేక ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పటికీ మార్పు చెందకుండా కక్ష పూరిత మనస్తత్వం తో ప్రవర్తిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు పేదలను పట్టించు కోలేదని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఇస్తుందని అన్నారు.త్రాగునీరు, రోడ్లు, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, స్కూల్, విద్యుత్ సరఫరా వంటి అనేక మౌళిక వసతుల వసతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. గత 8 సంవత్సరాలుగా పేదలు ఇబ్బందులు పడిన మాట వాస్తవమేనని, ఆ సమస్యలకు నేడు పరిష్కారం లభిస్తుందని, అర్హులైన బాధితులు ఎవరైనా ఇంకా మిగిలి ఉంటె వారికి కూడా తమ ప్రభుత్వం తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదలను కొంత మంది ముఠాగా ఏర్పడి మోసం చేస్తే గత పాలకులు



పట్టించుకోలేదన్నారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు పేరిట ఇచ్చిన పత్రాలు బోగస్ అని, సిసిఎల్ఏ ఆ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. లాఠీ ఛార్జ్ లేకుండా అక్రమ నిర్మాణాలు కూల్చివేసి దగా కోరులను తరిమివేశామని మంత్రి తెలిపారు. నిరుపేదలకు వెలుగు మట్ల భూదాన్ భూములలో భూ పట్టాలు పంపిణీ చేస్తున్నామని, పిల్లల భవిష్యత్తు కోసం ఇక్కడ మోడల్ స్కూల్ నిర్మిస్తామని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన రహదారులు, విద్యుత్, మంచి నీరు, రోడ్లు, డ్రైయిన్ వంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తామన్నారు.డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రిని తీసుకువచ్చి భూ దాన్ భూములలో నూతనంగా చేపట్టే 311 మంది లబ్ధిదారుల కాలనీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఇబ్బంది పడటం జరిగిందని ఆయన తెలిపారు. అనధికారికంగా నిరుపేదలు నివసించే దుస్థితి రాకుండా అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వెలుగు మట్ల భూదాన్ భూములకు సంబంధించి పెద్ద భూ మాఫియా నడుస్తుందని, ప్రజల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 311 మంది నిరుపేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు నివసించే కాలనీలో ఇండ్లతో పాటు పార్క్, రోడ్డు, స్కూలు, విద్యుత్తు, త్రాగు నీరు వంటి మౌళిక సదుపాయాల పనులు కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక కేసు క్రింద పరిగణించి ఇంటి నిర్మాణానికి మంజూరు చేసే నిధులు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప దురిశెట్టి, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి ప్రముఖ న్యాయవాది మఠం విశ్వనాథ్ స్వామి

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 11 :**




ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం , పాఠశాల మౌలిక వసతుల కల్పనకై దాతల సహకారం అందించాలని ప్రముఖ న్యాయవాది నాగ్దర్ వాస్తవ్యులు విశ్వనాథ్ స్వామి అన్నారు ..బుధువారం నాడు పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు 10వ తరగతి లోని 169 మంది విద్యార్థులకు 20 వేల విలువ కలిగిన పరీక్షా సామాగ్రిని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలుగా నాగ్దర్, ర్యాకల్ , కడపల్ జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి & పరీక్ష సామాగ్రి అందజేస్తున్నానన్నారు .. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం నిరంతరం బాగా చదివి అభివృద్ధి సాధించాలన్నారు . నారాయణఖేడ్ ప్రాంతవాసులు హైదరాబాదులో ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ తమ మాతృభూమికై తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ ,ఉపాధ్యాయులు యాదగిరి, రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య , దన్సింగ్, రాజయ్య , జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి


జిల్లా ఆసుపత్రిలో కలెక్టర్


విద్యార్థుల తో కలెక్టర్


మురుగు కాల్వ పరిశీలన చేస్తున్న కలెక్టర్

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఇ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటలో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను, మహిళా వార్డ్ ను ఆసుపత్రి లో ప్రతి రూమ్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని, ఎన్ని అంబులెన్సు లు ఉన్నాయని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఓపి ని తనిఖీ చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ బగీరత వాటర్ సప్లై ఉందా, ఆసుపత్రి లో ఉన్న సమస్య ల పై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లోభాగంగా తాండూర్ నియోజకవర్గం గౌత పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు. గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రగతిపై అరా తీశారు. గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు మరియు ఇతర మౌలిక వసతుల పరిస్థితి పై ఆరా తీశారు.

ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కార చర్యలు చెపడతామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగంగా మరియు పారదర్శకత తో చేయాలనీ అధికారులకు ఆదేశించారు.గ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో సమన్వయం కలిగి పని చేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సేవల మెరుగుదల కోసం సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.. గౌత పూర్ పక్కనే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు ఉపాధ్యాయులు గా మారి విద్యార్థులకు గణితం బోధించి, విద్యార్థుల చే చదివించారు. ఈ సందర్బంగా కిచెన్ ను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు.

చెంగోల్ గ్రామ పంచాయతీ పరిది లో మురికి కాలువ లను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామం లో చెత్త సేకరణ జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాది కారి రేణుకా దేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్, మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తహసీల్దార్ తారా సింగ్, ఎం పి డి ఓ విశ్వ ప్రసాద్, సర్పంచ్ లు సృజన, నర్సమ్మ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా పెడుతున్న చిరు వ్యాపారులను తొలగించాలని అధికారులకు వినతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ లో గల నానక్ రామ్ గూడ గ్రామంలోకి రావడానికి వీలు లేకుండా వీధి వ్యాపారస్తులు అనధికారికశీగా కాలనీ ఎంట్రన్స్ బ్లాక్ చేసి వాహనాల రాక పోకలకు ఆటంకం కలిగించడం జరుగుతుందని జె బి ఎం కాలనీ వాసులు సర్కిల్ అధికారులకు, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మా కాలనీ లోపలికి వెళ్లే ఎంట్రన్స్ దగ్గరలో ప్రతిరోజు మరియు ప్రత్యేకంగా ప్రతి ఆదివారం.కొందరు కూరగాయల షాప్స్, హరే ఏక్ మాల్, పండ్ల దుకాణాలు, అనధికృత వాహనాలు పెట్టడం జరుగుతుందనీ, దీనివల్ల మాకు మా ఇళ్లల్లోకి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామనీ తెలిపారు. పలుమార్లు వాళ్లకు చెప్పగా వాళ్లు పట్టించుకోవడం లేదనీ. వాళ్లని ప్రశ్నిస్తే మా పైకి దాడి చేయడానికి తిరగబడుతున్నారనీ, ప్రతి వారము గొడవలు అవుతున్నాయనీ పేర్కొన్నారు. తమకు జిహెచ్ఎంసి నుంచి పర్మిషన్ ఉందనీ, మేము జిహెచ్ఎంసి వాళ్ళకు, మండల ఆఫీస్ వాళ్లకి ప్రతి వారం ఒక్కొక్క షాప్ చొప్పున కొంత అమౌంట్ చెల్లిస్తున్నామని మా పైకి గొడవకి దిగుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారం జరిగే ఈ వారంతపు సంతలో ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన బాధ్యత మీ ఉన్నదని నమ్ముతూ దయచేసి మీరు ఈ సమస్యని పరిశీలించి మా ఇబ్బందులు తొలగించాలని దేవరకొండ బాలకృష్ణ, రాజు, మహేందర్ వినతి పత్రం ద్వారా కోరినట్లు తెలిపారు.

## గంగ్యాడ గ్రామాన్ని సందర్శించిన ఎంపీ ఓ విజయ్ కుమార్ గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేష్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని గంగాడ గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్న విషయాన్ని తెలుసుకోవడానికి మండల అధికారి ఎంపీ ఓ విజయ్ కుమార్ సందర్శించారు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్మశాన వాటికను త్వరగా పూర్తిచేయాలని కాంపౌండ్ వాళ్ళు నిర్మించి చెట్లు నాటి అభివృద్ధి చేయాలని అన్నారు గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలోని పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భానూరి హరీశ్వర్ రెడ్డి నాయకులు రవి ఉపేందర్ రెడ్డి వెంకట్రామిరెడ్డి శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ డివిజన్ 286 పరిధిలోని సమాధుల ప్రాంగణాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

- నల్ల జై శంకర్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ డివిజన్ 286 పరిధిలోని సమాధుల ప్రాంగణాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈరోజు నల్ల జై శంకర్ గౌడ్ జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పులి బాలరాం మరియు కేశవ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సమాధుల ప్రాంగణాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ఉన్నాయని తెలిపారు. అక్కడ సరైన పరిశుభ్రత లేకపోవడం, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా సమాధుల వద్ద ఉన్న వాష్‌రూమ్‌లు దెబ్బతిన్న పరిస్థితిలో ఉండి ప్రజలు ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాయని, తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ ప్రస్తుతం పనిచేయకపోవడంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రియమైన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, సమాధుల ప్రాంగణాలు గౌరవప్రదమైన ప్రదేశాలు కావడంతో అక్కడ కనీస పౌర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా సమాధుల వద్ద బోర్‌వెల్‌ను మరమ్మత్తు చేసి తాగునీటి సౌకర్యం కల్పించడం, వాష్‌రూమ్‌లను పునరుద్ధరించడం, సమాధుల ప్రాంగణంలో క్రమం తప్పకుండా పరిశుభ్రత నిర్వహించడం, మొక్కలు నాటడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే ప్రారంభించి టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బాలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



## వెలుగుమట్ల నిర్వాసుల కోసం కవిత నిరాహార దీక్ష విరమణ

- దీక్ష సంఘీభావం తెలియ చేసిన లకుమారపు మల్లయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిర్వాసితుల కోసం మూడు రోజులుగా నిరాహార దీక్షకు పూనుకున్న జాగృతి అధ్యక్షురాలు కవిత కు మద్దతుగా జాగృతి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు లకుమారపు మల్లయ్య బుధవారం సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ వెలుగుమట్ల నిర్వాసితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని వారి కోసం పోరాటం చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేడు ప్రభుత్వ హామీతో నిరాహార దీక్షను విరమించడం జరిగిందని తెలిపారు. వారికి న్యాయపరమైనటువంటి ఇళ్లస్థలాలతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ ను కట్టుబడి ఉంటూ ఉంటుందన్న ప్రభుత్వ హామీ ఆదేశాల మేరకు నిరాహార దీక్షను విరమించడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో సైతం వెలుగుమట్ల నిర్వాసితుల కోసం పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన పరిశుభ్రతకు నోచుకోని చిట్టి గిద్ద గ్రామం







- గ్రామంలోని మోరీలు కుళాయిలు నీచుతో మురుగు వాసనతో నిండిపోయాయి
- వెంటనే మోరీలను పరిశుభ్రంగా చేసే కార్యక్రమాలు చేపట్టాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం**

మండలపరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగు నీటి కాలువల్లో నీరు పారలేక . చెప్పు వచ్చేదారంతో. గ్రామంలోని పశువులకు తాగే హౌస్ లు కూడా నీసుతో నిండిపోయి ఉండడంతో నోరులేని మూగజీవాలు ఆ నీటిని తాగితే చనిపోయే అవకాశం ఉంటేనే ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు దీంతో రోడ్డంతా దుర్వాస వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామాల్లో ప్రధాన కూడలి వద్ద పారుతున్న మురుగునీటిలో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచి పోయింది. అదేవిధంగా ఆయా గ్రామాల్లో తా గు నీటి కొళాయిల వద్ద మురుగునీరు నిలిచి నీరంతా కలుషితంగా వ స్తున్నాయని వాపోతున్నారు. డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు ఎక్క డిక్కడ నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమల ఉత్పత్తితో అలా ్లడుతున్నామని, రాత్రివేళల్లో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు. దోమలతో విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మండల అధికారులు మాత్రం తమ కార్యాలయాలకు పరిమితమయ్యారని ప్రజలు మండిపడుతు న్నా రు. గ్రామా ప్రజలు సర్పంచ్ కి మండల అధికారులకు సమస్యలపై విన్న వించినా వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## పై ఫోటోలో ఉన్న వ్యక్తి మిస్సింగ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ వ్యక్తి పేరు వంగ మహిపాల్, వయస్సు 31 సంవత్సరాలు. నివాసం: ఇందిరానగర్ కాలనీ. ఇతను భారత్ స్టీల్ దుకాణంలో పని చేస్తున్నాడు. నిన్నటి రోజు దుకాణానికి పని చేయడానికి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. ఈ వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినచో దయచేసి సమాచారం ఇవ్వగలరు.ఎస్ హెచ్ ఓ, కామారెడ్డి.8712686145

# ప్రజల జీవన ప్రమాణాల పెంపు, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

132 – జీడిమెట్ల డివిజన్ వైష్ణోయి ఎంక్లేవ్ లో 50.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కాలనీ పార్కును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రజల జీవన ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైష్ణోయి ఎంక్లేవ్ అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారి రాకేష్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, అనిల్, నరేందర్ రెడ్డి, జయం చారి, సిల్వర్ పార్క్, అర్బానా, ఫ్రూట్స్ ఎంక్లేవ్, శ్రీని ఎన్క్లేవ్ తో పాటు పలు కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభలల్లో ఓంకార్ పాత్ర అనే అంశం పై రవీంద్ర భారతిలో జరిగే సభను జయప్రదం చేయండి

- యంసిపి ఐ(యు) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**


ఈనెల 17వ తేదీన రవీంద్ర భారతి హైదరాబాదులో జరిగే సభను జయప్రదం చేయాలని బుధవారము రోజు మియాపూర్ స్టాలిన్ నగర్ ఎంసిపిఐ(యూ)పార్టీ జెండా వద్ద గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ.. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు ఎం సిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవం, కామ్రేడ్ ఓంకార్ తన ఆరున్నర శతాబ్దాల రాజకీయ పరస్థానంలో ఏ శక్తులకు లొంగకుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు .నిత్యం ప్రజల కోసం జీవించిన ఆయను శత్రువులు హత్య దాడులు చేసిన చావుకు తలవంచని మృత్యుంజయుడు ప్రజా సమస్యల పైన చట్టసభల ల్లో ప్రజాగళం వినిపించిన అసెంబ్లీ టైగర్ తెలుగు రాష్ట్రాల ప్రజలు మెచ్చిన నిస్వార్ధ ప్రజాసేవకుడు కామ్రేడ్ ఓంకార్ ఆయన జీవితకాలమంతా ప్రజల కోసం తపించి పనిచేశారు అలాంటి ఓంకార్ ని వరంగల్ జిల్లా నర్సంపేట శాసనసభ నియోజకవర్గ ప్రజలు 1972 నుండి 1994 వరకు ఐదుసార్లు శాసనసభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నారు నర్సంపేట శాసనసభ్యునిగా రాష్ట్ర శాసనసభ లో ప్రాతినిధ్యం వహిస్తూనే ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా చట్టసభలలో ప్రజాగళంగా వినిపించేవారు పాలకవర్గాలకు లొంగకుండా ఏ పార్టీకి తోకగా మారకుండా చట్టాల అమలులో అవకతవకలపై భూ సమస్యలపై, విద్యా వైద్యం విధానం, ఉద్యోగ కల్పన, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, నీళ్లు నిధులు పంపకాలపై అసెంబ్లీలో ధారాళంగా మాట్లాడి అనేక సూచనలు చేస్తూ ప్రజల గొంతుకైనా ఓంకార్ ని ప్రజలు అసెంబ్లీ టైగర్ గా అభివర్ణించుకున్నారు. బూటకపు ఎన్కౌంటర్ల ను వ్యతిరేకిస్తూ నక్సలిజం ప్రభుత్వ వైఖరి అనే అంశంపై శాసనసభలో ఏకధాటిగా రెండున్నర గంటలు ప్రసంగించి శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వము భార్గవ కమిషన్ (ఏకసభ్య కమిషన్) వేయించడంలో ఓంకార్ పాత్ర అమోఘమైనది కామ్రేడ్ ఓంకార్ ఆదర్శవంతమైన జీవితాన్ని పోరాటస్మృతులను స్పందిస్తూ 2025 మే 12 నుండి 2026 మే 12 వరకు సంవత్సర కాలం పాటు కార్యక్రమాలను వివిధ రూపాలలో ఎంసిపిఐ(యు) పార్టీ నిర్వహిస్తుంది కార్యక్రమంలో భాగంగా 2026 మార్చి 17న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాదు రవీంద్రభారతిలో చట్టసభలలో ఓంకార్ పాత్ర అనే అంశంపై రాష్ట్ర స్థాయి సభను నిర్వహించడం జరుగుతుంది. ఈ సభకు రాష్ట్ర మంత్రులు, శ్రీధర్ బాబు ,సీతక్క ,జూపల్లి కృష్ణారావు, వామపక్ష పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు. కావున ఈ సభ జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు ప్రజాతంత్ర వాదులు వివిధ రాజకీయవర్గాలు, కవులు కళాకారులు మేధావులు మహిళలు యువజనులు, విద్యార్థులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి,ఇస్లావత్ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు పి భాగ్యమ్మ, స్థానిక పార్టీ సభ్యులు, యం రాణి, విజయలక్ష్మి, కిషన్, గంగాధర్ లక్ష్మి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారి నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు....మరికొన్నిటిని జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారుఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ ఏ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ నాగదేవత ఆలయం వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రం ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...



# హైదరాబాద్‌లో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ కొరత ఇబ్బందులలో హాస్టల్ నిర్వాహకులు

- ప్రభుత్వ జోక్యం కోరిన ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

హైదరాబాద్ నగరంలో హాస్టళ్లకు కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో వేలాది హాస్టల్ నిర్వాహకులు, లక్షలాది మంది అతిథులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలంగాణ రాష్ట్ర ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ (టీఎస్ఐటి సిహెచ్ఏ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంపై అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాతా కరుణాకర్ మాట్లాడుతూ.. సమస్య తీవ్రతను వివరించారు. హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 11 వేల హాస్టళ్లు ఉండగా, వాటిలో దాదాపు 10 లక్షల మంది అతిథులు నివసిస్తున్నారని తెలిపారు. అయితే అంతర్జాతీయంగా అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు . గ్యాస్ డీలర్లు ఇప్పటికే సుమారు 35 శాతం ధర పెంచినప్పటికీ, నిన్నటి నుంచి సరఫరాను పూర్తిగా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణలో గ్యాస్ ప్రాణవాయువులాంటిదని, గ్యాస్ లేకపోవడం వల్ల వంటలు చేయడం అసాధ్యంగా మారిందని అన్నారు. ఒక సిలిండర్ ద్వారా రోజుకు సుమారు 309 మందికి మాత్రమే భోజనం తయారు చేయగలమని, ప్రస్తుతం సరఫరా లేకపోవడం వల్ల అల్పాహారం, భోజనాల ఏర్పాటులో తీవ్ర సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. దీనివల్ల లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. డీలర్లతో చర్చలు జరిపినా సమస్యకు సరైన పరిష్కారం దొరకలేదని, కనీసం నామమాత్రంగా అయినా గ్యాస్ సరఫరా చేయాలని కోరామని చెప్పారు. అవసరమైతే డొమెస్టిక్ గ్యాస్ ద్వారా అయినా హాస్టళ్లకు తాత్కాలికంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టళ్లను ప్రాధాన్యత రంగంగా గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని సరిపడ గ్యాస్ అందించాలన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన ఈ సమస్యను ప్రభుత్వము అత్యవసరంగా పరిష్కరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ మహిధర్, నాయకులు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మధు, సూర్య, ప్రతాప్ రెడ్డి, వర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రజా పాలన చేపట్టి నుండి శరవేగంగా లింగంపల్లి గ్రామంలో పరిశుభ్రత ప్రణాళికను నిర్వహిస్తున్న

- గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని లింగం పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రశ్నిస్తాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లింగంపల్లిలో శరవేగంగా ప్రతి రోజు గ్రామపంచాయతీ సెక్రెటరీ గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు కలిసి ప్రతి వార్డు వార్డు తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని ఎక్కడైతే సమస్య ఉందో ఆ ఫ్లాట్ యజమానికి ఫోన్ ద్వారా వెంటనే ఫ్లాట్ ను శుభ్రం చేసుకొని అక్కడ ఇల్లు నిర్మించుకోవాలని లేదంటే అక్కడున్న పొదలను తొలగించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు సహాయకరించాలని గ్రామ సర్పంచ్ గ్రామస్తులకు పేర్కొన్నారు అదే విధంగా గ్రామంలో మోరీలు త్రాగునీటి సమస్యలు ఎక్కడ కూడా సమస్య లేకుండా వెన్న వెంటనే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటున్న గ్రామ సర్పంచ్కి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా గ్రామస్తులు తమ పొలాలకు వెళ్లే రోడ్లకు గత వారం రోజుల నుండి సొంత నిధులతో జెసిపి పనులు మొదలుపెట్టి ఇరువైపుల చెట్లను ముండబదను తొలగించి పొలాలకు వెళ్లే రోడ్లను శుభ్రం చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో మిగిలిన సిసి రోడ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయడానికి మెటీరియల్ కూడా తేవడం జరిగిందని పేర్కొన్నారు ప్రజాపాలన కార్యక్రమంలో లింగంపల్లి గ్రామం ముందంజలో ఉంది మండలంలో లింగంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో కార్యక్రమాలు చురుకుగా పాల్గొని గ్రామంలోని సమస్యలు వెంటనే తీర్చే విధంగా వివిధ సర్పంచులు పనిచేయాలని గ్రామస్తులు అన్నారు పరిచే దిశగా తీసుకువెళ్లడానికి గ్రామ సర్పంచ్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు వారితో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు సర్పంచ్కి సహకరించడంలో ఎంతో ఆనందం ఉందని గ్రామ సర్పంచ్ అన్నారు .




# రేవంత్ రెడ్డి శీఘ్రు పౌర సంస్కరణల పాలన భేష్

- డి పి శ్రీనివాస్ రావు అంబేద్కర్ సేన తెలంగాణ కన్వీనర్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శీఘ్రు పౌర సంస్కరణల ద్వారా హైదరాబాద్ పట్టణ ప్రకృతి దృశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి డైనమిక్ పాలనకు తెలంగాణ నేడు హృదయపూర్వకంగా ప్రశంసలు అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వం తెలంగాణను సర్వతో ముఖాభివృద్ధి దిశగా పనిచేస్తుంది, అయినప్పటికీ విపరీతంగా వ్యాపించిన రోడ్‌సైడ్ పార్కింగ్ మన రోడ్లను ఇరుకున పెట్టింది. ప్రమాదాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అక్రమ పార్కింగ్‌ను నిర్మూలించడానికి, భారీ ఆదాయాన్ని సంపాదించడానికి, వేలాది మంది నిరుద్యోగ యువతను శిక్షణ పొందిన అటెండర్లుగా నియమించడానికి సమర్థవంతమైన చెల్లింపు రోడ్‌సైడ్ పార్కింగ్‌ను వెంటనే ప్రారంభించాలని డిపి శ్రీనివాస్ రావు కోరుతున్నారు అని కన్వీనర్ నొక్కి చెప్పారు. డిజిటల్ కియోస్క్‌లు, సిసిటివి , మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో కూడిన ఈ పరివర్తన దశ - ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది, ఫుట్‌పాత్‌లను తిరిగి పొందుతుంది. సిఎం రేవంత్ రెడ్డి యొక్క పీపుల్-ఫస్ట్ మోడల్‌ను జాతీయ ప్రమాణంగా పెంచుతుంది. డిపి శ్రీనివాస్ రావు నేతృత్వంలోని అంబేద్కర్ సేన పూర్తి మద్దతును ఇస్తుందని ప్రతిజ్ఞ చేస్తుంది. 30 రోజుల్లో అమలు చేయాలని డిమాండ్ చేస్తుంది. డిపి శ్రీనివాస్ రావు, కన్వీనర్, అంబేద్కర్ సేన, తెలంగాణ పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇస్తున్నారు మరియు 30 రోజుల్లోపు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# ఎల్లకొండ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం

- ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో ఎస్సీ కాలనీ 12వ వార్డులో నూతనంగా బోరు వేయించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్యం పై ఎక్కువగా శ్రద్ధ వహించి శుభ్రం చేయించడం జరుగుతుందని అన్నారు ఇప్పటికి రెండు బోర్లు వేయించడంతో మరో బోరును 12వ వార్డులో వేయడం జరుగుతుందని అన్నారు దీనితోపాటు గ్రామంలో డ్వాక్రా మహిళ భవనాన్ని మహిళలకు అందుబాటులో వచ్చే విధంగా నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు త్వరలో భవనాన్ని కూడా పూర్తి చేస్తామని అన్నారు గ్రామంలోని ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు త్రాగునీరు మరుగుదొడ్లు పలు కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచే విధంగా చేపడుతామని అన్నారు గ్రామంలోని ఏ సమస్యనైనా తమ కార్యవర్గంతో చర్చించి అభివృద్ధి చేస్తామని గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపెడతామని గ్రామంలో వీధి దీపాలు మోరీల వంటి సమస్యలు లేకుండా సస్యశ్యామలంగా గ్రామాన్ని తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పలను పతి పేదవాడికి అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూస్తానని గ్రామ సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నరేష్ ఉప సర్పంచ్ పెంటని రామచందర్, ఏం ప్రకాష్, పి. బాల్ రాజ్, కే శ్రీనివాస్, ఈ శేఖర్, జె సురేష్, కే లక్ష్మణ్, ఏ సంతు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లకొండ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం





- పుట్టి పెరిగిన ఊరు రుణం తీర్చుకోలేం
- విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న చౌహాన్
- ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న చౌహాన్
- పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి
- అభినందించి పరీక్ష సామాగ్రి అందజేత
- తన సొంత ఆర్థిక అన్నులతో 108 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత
- మండలంలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలి
- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

విద్యా పేదరికానికి అడ్డు కాకూడదని పోటీ ప్రపంచాన్ని జయించడం కోసం విద్యార్థులు సంకల్ప దీక్షతో విద్యను కొనసాగించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహన్ అన్నారు. చందంపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కస్తూర్బా గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యను అభ్యసించే పదవ తరగతి విద్యార్థులకు మండల వ్యాప్తంగా 108 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో తన సొంత ఆర్థిక నిధులతో అందించారు. ఈ సందర్భంగా చందంపేట జిల్లా పరిషత్ హై స్కూల్, చందంపేట కస్తూర్బా గాంధీ పాఠశాల, చిత్రియాల జడ్పీహెచ్ఎస్, తెల్దేవరపల్లి ఆశ్రమ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పరీక్ష సామాగ్రి అందించి మాట్లాడుతూ ఆస్తులను నగదును బంగారాన్ని దొంగలించగలరని చదువును ఎవరు దొంగలించలేరని మనిషిని చదువుతోపాటు సంస్కారం వస్తుందని సంస్కారాన్ని గుర్తించే మనిషికి విలువను పెంచుతుందని ఆయన తెలిపారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి స్వశక్తితో ఎదగాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల భవిష్యత్తు కోసం వెన్నుదండగా నిలవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతి కోసం అహోరాత్రులు కృషి చేస్తారని వారి యొక్క కృషి వెలకట్టలేనిది అని తెలిపారు. ప్రతి విద్యార్థిలో చదివే గుణం ఉంటుందని దాన్ని వెలికి తీసినప్పుడు మాత్రమే విద్యార్థి శిల నుండి శిల్పంగా మారుతారని తెలిపారు. ఆ గురువు తన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తాను చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఇసుకలలో రాతలు రాసుకొని ఉన్నత చదువులు చదువుకొని నేడు స్థిరపడ్డానని తెలిపారు. తన గ్రామానికి ఏమిచ్చినా రుణం తీరని అందుకోసమే విద్యాపరమైనటువంటి సేవా కార్యక్రమాలను అనేక సంవత్సరాలుగా చేపడుతున్నానని తెలిపారు. ఇకముందు కూడా తాను విద్యార్థుల అభివృద్ధి కోసం తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమణ మూర్తి యాదవ్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

చదువు ద్వారానే వ్యక్తి వికాసం చెందుతుందని చదివే అన్నిటికీ మూలమని విద్య పట్ల నిర్లక్ష్యం చేయవద్దని విద్యా వికాసం కోసం లయన్స్ క్లబ్ పనిచేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. తెల్ దేవరపల్లి గ్రామవాసి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహన్ ఆర్థిక సహాయంతో చందంపేట మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి 108 విద్యార్థులకు ఆయన ఆర్థిక సాయంతో పరీక్ష సామాగ్రిని బుధవారం అందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యం విద్యార్థులు విజయ శిఖరాల వైపు నడవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వనం శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మల్లేశ్వర్ నాయక్ విజయ్ కృష్ణ, శ్రీనివాస్, కోమలి, రాజేష్, వేణు, పరశురాం, ఇందిరా, తేల్దేవరపల్లి గిరిజనఆశ్రమ సంక్షేమ హాస్టల్ హెచ్ఎం హెచ్ఎం రమణమూర్తి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు రమేష్, రవి కుమార్, వీరాంజనేయులు, బాలకృష్ణ జయశంకర్ గౌడ్ కవిత, ఆర్. శంకర్ నాయక్, లోకేశ్వరి ,పి. రామకృష్ణ, పి. ఆంజనేయులు, ఏఎన్ఎం సరస్వతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు.




# విద్యుత్ ఘాతంతో చనిపోయిన గొర్రెలకు నష్ట పరిహారం చెల్లించాలి సర్పంచ్ దాసరి శ్రీనివాస్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 11**

మునగాల:విద్యుత్ ఘాతంతో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని. కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో మంగళవారం నీళ్లు త్రాగేందుకు వెళ్లిన 25 గొర్రెలు విద్యుత్ ఘాతంతో మృతి చెందడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గొర్రె లకాపరి అయిన చింతకాయల అరుణ్ కుమార్ కు 23 గొర్రెలు కలవు అవి కొక్కిరేణి గ్రామం చెరువు దగ్గర మేతకు వేసుకుంటూ చెరువులోకి వెళ్లి నీళ్లు త్రాగుతున్న సందర్భంలో చెరువులో ఉన్న మోటర్లు నీలల్లో ఉండటం వల్ల నీలకు కరెంట్ షాక్ వచ్చి 23 గొర్రెలు చనిపోవడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పోషణ మొత్తం కూడా వాటి ద్వారానే నడుస్తుందని అవి చనిపోవడం వల్ల వారి జీవనోపాధికి నష్టం కలిగిందని వారన్నారు.ఇట్టి విషయంపై ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు స్పందించి ఐదు లక్షల రూపాయల ఎక్సిగేసియాను తక్షణమే అందించాలని వారన్నారు.



# గౌరవ డాక్టరేట్ అవార్డు ను అందుకున్న మాద గోవర్ధన్ గౌడ్

- సామాజిక సేవ స్పందించే గుణం మాదా మనస్తత్వం
- అవార్డు తన జీవిత సాఫల్యానికి మెట్టు
- విద్య వైద్యం కలలు కళాకారులు పర్యావరణం యువత సన్మార్గంలో నడిపించే నావ గా మాద గోవర్ధన్ గౌడ్- స్ఫూర్తిదాయకంగా నిలిచిన మాద గోవర్ధన్ గౌడ్
- మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా

**పీఏ పల్లి దేవరకొండ నీలగిరి వార్త**

సమాజ హితం కోసం కులమతాలకు అతీతంగా సమాజంలో నేటికీ విద్య విద్యకు దూరంగా ఉంటున్న బాల బాలి కలను గుర్తించడంతో పాటు మూఢనమ్మ కాలు ప్లాస్టిక్ పర్యావరణం పై అవగాహన సదస్సులు నిర్వహించడంతోటే తనకు ఈ అవార్డు రావడం జరిగిందని మాద గోవర్ధన్ గౌడ్ తెలిపారు.గౌరవ డాక్టరేట్ అవార్డు 2026 సంవత్సరమునకు గాను పి.ఏ.పల్లి మండలం. అక్కంపల్లి గ్రామానికి చెందిన మాద గోవర్ధన్ గౌడ్ అందుకున్నాడు.మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో నుండే డా.బి.ఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద లను ఆదర్శం గా తీసుకొని సామాజిక సేవా దృక్పథంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అన్ని సేవా కార్యక్రమాలో చురుకుగా పాల్గొన్నాడు. కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాడు , మహిళా సాధికారత,యువత సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన మొదలగు అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేది. పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం తగు సహాయం అందించడంలో ముందు ఉండేది.వృద్ధులకు,పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది, మానసిక వికలా ంగుల పునరావాస కేంద్రం నిర్వాహణ మొదలగు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసినాడు. ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు




గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసినారు. మార్చి 10 , 2026 వ తేదీన హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డా. ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాలనుండి సుమారు రెండు వందల మంది డెలిగేట్స్ హాజరు అయినారు. ఈ సందర్భంగా ఆకుల రమేష్ మాట్లాడుతూ ముందు ముందు ఇలాంటి అవార్డు లు ఎన్నో అందుకోవాలని సూచించారు. అవార్డు గ్రహిత గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ నా యొక్క సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డా ఆకుల రమేష్ కి మరియు అందుకు సహకరించిన డా చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞలు తెలియజేశారు. ఈ అవార్డు రావడంతో నాకు సామాజిక సేవ పట్ల మరింత బాధ్యత పెరిగిందని, మా యొక్క సేవలను విశృతం చేస్తామని తెలిపారు.

# దళిత కౌన్సిలర్ లు పేదల సంక్షేమం కోసం పనిచేయాలి

- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో దళిత కౌన్సిలర్ లకు సన్మానం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణ అభివృద్ధిలో దళిత కౌన్సిలర్ లు భాగస్వాములు కావాలని, పేద వర్గాల సంక్షేమం ధ్యేయంగా పని చేయాలని దళిత నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, వల్లపట్ల దయానంద్, గుద్దేటి ఎల్లయ్య మాదిగ ఎర్ర వీరస్వామి మాదిగ, యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ భవన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన దళిత కౌన్సిలర్ లు మూడో వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు, ఏడో వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, 19 వార్డు కౌన్సిలర్ పిడమర్తి కీర్తి, 28 వార్డు కౌన్సిలర్ సంద్రపాటి విజయకుమార్, 35 వార్డ్ కౌన్సిలర్ జ్యోతి శ్రీ విద్య కరుణాకర్, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పోతరాజు ఇందు శ్రీ అనిల్ ,23వ వార్డు కౌన్సిలర్ వల్దాసు లక్ష్మీ రెబల్ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు పాటుపడతామని, గెలిపించిన వివిధ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు



డాక్టర్ విజయ మోహన్, ఇరుగు కోటీశ్వరి, సిహెచ్ రామన్న హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వార్డు లలో దళిత పేదలకు అందేవిదంగా కృషి చేయాలని, ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. మాదిగ ఉద్యోగుల సంఘం నాయకుడు దున్న శ్యామ్, చింత జాన్ విల్సన్, దళిత నాయకులు బొజ్జ సైదులు మాదిగ, బరపటి ప్రభాకర్, నవిలే ఉపేందర్, మున్సిపాలిటీ దళిత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి లో ఓహెచ్ఆర్ ట్యాంక్ క్లినింగ్

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండలంలోని ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామధేను గౌరారం గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగు నీటిని అందించాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య,గ్రామ వార్డు సభ్యులు దర్శనం విష్ణు లు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఓ హెచ్ ఆర్ ట్యాంక్ ను క్లినింగ్ చేయించారు.ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి,ట్యాంక్ క్లినింగ్ చేసి, బ్లీచింగ్ పౌడర్ వేసి ఉంచాలని,పారిశుధ్య పనులు చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి తెలిపారు.ప్రజా పాలనలో ప్రజల అవసరాల కనుగుణంగా పాలన సాగుతుందని వారు అన్నారు.





# కురుమల సమస్యల పరిష్కారం కోసం మేనిఫెస్టోలో చేర్చాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి వినతి

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 11 :**

రాష్ట్రంలో కురుమ( గొల్ల కురుమ) సామాజిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చే పార్టీలు తమ మ్యానిఫెస్టోలో స్పష్టమైన హామీలు నెరవేర్చల పొందుపరచాలని కోరుతూ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా వారికి శాలువా కప్పి పూల బొకేలను అందజేసి సన్మానించారు. సంక్షేమ పథకాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి బిజెపి నాయకులు తీసుకువెళ్లాలని కోరారు. స్పందించిన రామచందర్ రావు కురుమల సమస్యలు తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడ రాజ్ కుమార్ కురుమ, ఉపాధ్యక్షులు కొల్లు రమేష్ కురుమ,కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,కోడూరు అశోక్ కురుమ ప్రచార కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి రావుల ఐలయ్య కురుమ, కాల్నే మల్లేశం కురుమ ఎల్బీనగర్ అధ్యక్షులు, బాలం శ్రీనివాస్ కురుమ వర్కింగ్ ప్రెసిడెంట్, మందుల విద్యాసాగర్ కురుమ ప్రధాన కార్యదర్శి ఎల్బీనగర్, బండారి శ్రీశైలం కురుమ ఉపాధ్యక్షులు, కడగంచి మల్లేశం కురుమ ఉపాధ్యక్షులు,ఎమ్మె నరేష్ కురుమ ఉపా ధ్యక్షులు, మాలిగ శ్రీశైలం కురుమ, కడగంచి శంకర్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...

పట్టణంలో బుధవారం రోజున ఎస్టీయూ ఆధ్వర్యంలో.హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వార్డ్ కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి లను స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్ టి యు నాయకులు ఘనంగా సన్మానించారు. హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, పాలూరి అంజయ్య రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ, రామిశెట్టి శ్రీనివాసరావు, అత్తి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు నేలపట్ల సత్యనారాయణ, కీత శ్రీనివాసరావు,మీసాల నరసింహారావు, సిహెచ్ రాజేష్, నందిపాటి సైదులు, కర్నె వెంకటేశ్వరరావు , పెండెం రాంబాబు, చేపూరి నరసింహారావు, జానకి రెడ్డి, బుడిగ గోవిందయ్య, మీసాల వెంకటరమణ, వలిశెట్టి రాణి, పిట్టల నాగేశ్వరరావు, కళింగ రెడ్డి, మా భాష, మస్తాన్, బాల బోయిన నరేష్, బాలు నాయక్, ఎలుగూరి గోవిందు, జయరాం, శ్రీనివాస కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు వార్డుల సమస్యకు గంటల్లోనే పరిష్కారం

- ఏండ్ల తరబడి వేధిస్తున్న సమస్యకు సూర్యాపేట చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది గంటల్లోనే పరిష్కారం చూపారు..

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని 34, 46 వార్డులకు సంబంధించిన కొన్ని ఇండ్లు వార్డుల పునర్విభజన నేపథ్యంలో సరిహద్దులు సక్రమంగా లేని కారణంగా ఇండ్లు 46వ వార్డులో ఓటర్లు 34వ వార్డుకు కేటాయించారు. ఈ క్రమంలో వార్డు ప్రజలు ఏ వార్డ్ కౌన్సిలర్ కు చెప్పుకున్న వార్డులో నెలకొన్న సమస్యకు పరిష్కారం మార్గం చూపలేదు. అయితే కొత్తగా చైర్ పర్సన్ గా భాధ్యతలు చేపట్టిన మోరిశెట్టి నివేదిక లక్షాధి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించారు.. ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన శానిటేషన్ డ్రై లో భాగంగా వార్డుల్లో ఉన్న పేరుకుపోయిన చెత్త చెదారంతో పాటు ఖాళీ జాగలలో ఏండ్లుగా ఉన్న పిచ్చి మొక్కలను సైతం జేసిబి తో శుభ్రం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది బుధవారం నాడు తెల్లవారుజామున 6గంటల నుండే వార్డ్ ఇంచార్జ్ దంతాల నవీన్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొని పారిశుద్య కార్యక్రమాలు చేపట్టారు. ఏండ్ల కొద్దీ సమస్యలతో సతమతమవుతున్న వార్డ్ ప్రజలకు చైర్ పర్సన్ స్పందించి వెంటనే పనులను చేపట్టడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# 17వ వార్డు కౌన్సిలర్ పొట్ట మధును సన్మానించిన మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 17వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు పొట్ట మధును మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమారులు శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడు పార్టీ కోసం శ్రమించి ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీ సాధించి పార్టీ ప్రతిష్టను పెంచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్ల శ్రీకాంత్ రెడ్డి, బిల్యా నాయక్, నాగరాజు ,జెల్ల అంజి, తదితరులు ఉన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరాల నివారణపై అవగాహన సదస్సు

- జీవితం ఒక్కటే.. ఆదర్శవంతంగా జీవించాలి...- సూర్యాపేట ఎస్పీ.
- అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దు
- డిజిటల్ మని మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలి. - తప్పులు చేసేవారిని సంస్కరించి నేరరహిత సమాజం నిర్మించాలి.- తప్పుడు మార్గంలో నడిచే పిల్లలను తల్లిదండ్రులు హెచ్చరించాలి.
- రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి.
- మహిళలను గౌరించే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది.
- డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.- కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 11

మునగాల:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం,పౌరుల బాధ్యత, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మునగాల మండల పరిధిలోని,ఆకుపాముల గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్, పాల్గొని నేరరహిత సమాజ నిర్మాణం, పౌరుల బాధ్యతకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బినాన్స్, క్రిప్టో కరెన్సీ లాంటి డిజిటల్ మనీ మార్పిడిలో జాగ్రత్తలు పాటించాలని అత్యాశకు వెళ్లి సైబర్ మోసగాళ్లకు చిక్కుకొని సైబర్ నేరాల్లో చుక్కోవద్దని హెచ్చరించారు, డిజిటల్ కరెన్సీ మార్పిడి చేసే విషయంలో అధిక డబ్బు సంపాదించాలనే అత్యాశకు పోయి ఈ ప్రాంతంలో చాలామంది యువత సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బును పొంది సైబర్ నేరాల్లో చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజానికి డ్రగ్స్ అనే చీడపీడ పట్టిందని ఈ డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతుందని, పౌరులు డ్రగ్స్ మత్తుకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు, ఇలాంటి డ్రగ్స్ ను మన సమాజం నుండి ప్రాలదోలాల్సిన, తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తప్పులు చేసే వారిని సంస్కరించి నేరారహిత సమాజాన్ని నిర్మూలించాలని అన్నారు. దీనికోసం పోలీసులతో భాగస్వామ్యమై డ్రగ్స్, గంజాయి కి సంభందించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు.

చాలా మంది యువత చెడు అలవాట్లకు గురవుతున్నారు, పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి, తప్పుడు మార్గంలో వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు మందలించాలి అన్నారు. ప్రేమ ఆకర్షణలకు లోనై పిల్లలు బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అని తెలిపినారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలి,సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రాష్ట్ర పోలీసు ప్రతిష్టాత్మకంగా అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఆకుపాముల గ్రామ సమీపంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గుర్తు చేశారు.







గ్రామ ప్రజలు రహదారి వినియోగంలో జాగ్రత్తగా ఉండాలి అని కోరారు.మహిళలను గౌరవించే, పూజించే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు, మహిళలను గౌరవించాలి అని కోరారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. షి టీమ్స్, పోలీస్ భరోసా టీం పని చేస్తున్నాయి అన్నారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్... సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇతర ఎస్సైలు రవీందర్, ఏడుకొండలు, కోదాడ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ రామాచారి, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, గ్రామ పౌరులు ఉన్నారు.

# 16 వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లను సన్మానించిన మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 16 వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కేతావత్ రూప్ల ను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లు శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడు పార్టీ కోసం శ్రమించి ప్రజల ఆశీర్వాదంతో గెలిచి పార్టీ ప్రతిష్టను పెంచాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్ల శ్రీకాంత్ రెడ్డి, బిల్యా నాయక్, తదితరులు ఉన్నారు.



# ఘనంగా వీడ్కోలు సమావేశం

నీలగిరి వార్త చండూరు మండలం మార్చి 11

నల్గొండ జిల్లా చండూరు మండలం బోడంగపర్తి జడ్.పి.హెచ్.ఎస్ ఎంజీఎం పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క వీడ్కోలు సమావేశాన్ని పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు ఆనవాయితీగా వారికి ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పాఠశాల బృందం అలాగే పాఠశాల ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ పాల్గొని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాయడానికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ,భవిష్యత్తు సంకల్పాన్ని వివరిస్తూ, విద్యార్థులతో ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అంబులెన్స్ కొరకు బిజెపి నాయకులు నిరసన

ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

చింతకాని హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండా గోపి గవర్నమెంట్ ఆసుపత్రి ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ పలుమార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోలేదని, అందుకే ధర్నా చేసి నిరసన తెలియజేశామని అన్నారు. ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో చింతకాని మండల కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కనిపించలేకపోతున్నారని, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని లేకుంటే కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని,పోలీస్ యంత్రాంగం బలవంతంగా నిరసన అడ్డుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ కోరిపల్లి శీను సిద్ధార్థ బక్క సత్యమూర్తి సత్తెనపల్లి గోపి ,గోపాల్ కృష్ణ వేముల ఎల్లయ్య, దొడ్డా రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఈనెల 13వ తారీకు శుక్రవారం ఉదయం నుండి 18 వ తారీకు బుధవారం రాత్రి వరకు ఆరు రోజులు పాంచహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని దేవాలయ అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ తెలిపినారు మా కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో గత తొమ్మిది సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాల కార్యక్రమం జరుపుకుంటున్నాం 13 వ తేదీ ఉదయం అభిషేకం సాయంత్రం జ్యోతి ప్రజ్వలన, అంకురార్పణ, దీక్ష స్వీకారణ, శేషవాహనసేవ, 14వ తేదీ ఉదయం గరుడ వాహనసేవ శ్రీ వేణుగోపాలస్వామి వైనేతేయా ఇష్టి, ధ్వజరోహనం, నిషా చుర్నోత్సవం, సాయంత్రం అశ్వ వాహనం, హంస వాహనం,ఎదుర్కొల్లు , 15వ తేదీ ఉదయం హనుమత్ వాహనసేవ, సుదర్శన నరసింహా ఇష్టి, సాయంత్రం తిరు కల్యాణమహోత్సవం, 16వ తేదీ ఉదయం లక్ష్మి హయగ్రీవ ఇష్టి,ఒడి బియ్యం సారె మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నప్రసాద వితరణ సాయంత్రం శ్రీమన్నారాయనీయం, 17వ తేదీ ఉదయం భూవరహా ఇష్టి, సదస్యం, సాయంత్రం శతగళ విష్ణుసహస్రనామ పారాయణం,రథోత్సవం 18వ తేదీ ఉదయం మహాలక్ష్మి సహిత దన్వంతరీ ఇష్టి, పూర్ణహుతీ, చక్రస్నానం, సాయంత్రం శ్రీ పుష్పయాగం, వేదశీర్వచనం ఈ కార్యక్రమల అన్నింటికీ పుర ప్రజలు అందరూ హాజరై అన్ని కార్యక్రమాల్లో పాల్గొని ఆ దేవదేవుని ఆశీస్సులు



పొందగలరని కోరినారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాలచారి కమిటీ కార్యదర్శి కొత్త వెంకటకృష్ణ,కోశాధికారి పబ్బ విశ్వప్రసాద్, ఆర్గనైసింగ్ సెక్రటరీ తోట నవీన్ కుమార్ ధర్మకర్తలు బెజుగం రజనీకాంత్, కాసుల సురేష్ బాబు, భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు పాలరాపు పనేష్,దివ్వెల నాగరాజు, శ్రీనివాస్, నీల రాజన్న, సర్వేశ్వర్ రావు, గన్ను సతీష్ మరియు దేవాలయ మహిళ భక్త బృందం పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి: పాగర్తి సుధాకర్

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీతో పాటు చేర్వుమాదారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఉన్న పల్లె దవాఖానను వాడుకోవడం చాలా బాధాకరమని,ప్రభుత్వ స్థలాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్ల చిన్న చూపుచూస్తుందని,ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల నిర్లక్ష్యం ఉందనీ అర్థం అవుతుందని,చేర్వుమాదారం గ్రామ చుట్టు పక్కల ప్రాంతాల్లో ప్రజలు, పేదలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి తేవాలని కోరుకుంటున్నారని అన్నారనీ అన్నారు,ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని , లేని పక్షంలో పేద ప్రజల పట్ల ప్రత్యక్ష ఆందోళన చేస్తున్నామనీ అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబొయిన గోవింద రావు, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్ష వర్ధన్, కొదమగోండ్ల స్వామి దాస్, గెల్లా గిరి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి అవార్డులు అందుకున్న అరవింద పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలోని 42వ డివిజన్ రంగశాయి పేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ యొక్క ఇద్దరు విద్యార్థులు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలో జాతీయస్థాయి టాపర్లుగా నిలిచి అవార్డులు అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య తెలిపారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ కింగ్ కోఠిలోని భారతీయ విద్యా భవన్ లో బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి, జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో శివ బాలాజీ, అంజలి రాజ్ దాన్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ శ్రీ పూజ, డా. జీవన్ రెడ్డి, సుహాసిని, కపిల్ దేవ్, విపి పుష్ప, రజని ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ గత నెల (ఫిబ్రవరి 22) హైదరాబాద్ శేర్ లింగంపల్లిలోని అభ్యసన ద స్కూల్ లో జరిగిన జాతీయస్థాయి పోటీ పరీక్షకు 6 విద్యార్థులు హాజరు కాగా గణితం సబ్జెక్ట్ లో నాయిని విజయలక్ష్మి (6వ తరగతి), ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో కొడకండ్ల విరాట్ కుమార్ (3వ తరగతి) లు జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలిచి అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న విద్యార్థు




లకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ గా డాక్టర్ దామెర బిక్షపతి ఎన్నిక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రతిష్టాత్మకమైన కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో పనిచేస్తున్న సీనియర్ అధ్యాపకులు డాక్టర్ దామెర బిక్షపతి నీ ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్గా బుధవారం రోజున ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అధ్యాపకుల సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది, గత ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ క్యాంపస్ కు బదిలీ కావటం మూలంగా కొత్తగా డాక్టర్ దామెర బిక్షపతి ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ క్లబ్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ ఆర్ ఆదిరెడ్డి, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్, డాక్టర్ బండి శీను డాక్టర్ పి రమేష్, డాక్టర్ టి శేషు, డాక్టర్ చందులాల్ డాక్టర్ విజయ్ డాక్టర్ మంతిని శంకర్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ డాక్టర్ బి సదానందం, డాక్టర్ కళ్యాణి డాక్టర్ హరి శంకర్, డాక్ట,ర్ రవీందర్, డాక్టర్ కుమార్ డాక్టర్ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# 21వ శతాబ్దంలో విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు వివిధ శాస్త్రీయ అంశాలపై ముగ్గురు ప్రముఖులు ప్రసంగించారు.

1. ప్రొఫెసర్ ఎస్. జగన్నాథ స్వామి (కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్):
21వ శతాబ్దంలో విజ్ఞానాధారిత సమాజ నిర్మాణంలో శాస్త్ర ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచన, పరిశోధనాభిరుచి పెంపొందించడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో బోధన పద్ధతులను మెరుగుపరచడం అవసరమని తెలిపారు.

2. ప్రొఫెసర్ ఎన్. శంకరయ్య (హైదరాబాద్):
క్యాన్సర్ వ్యాధికి ఔషధాల ఆవిష్కరణ ప్రక్రియపై ఆయన వివరణాత్మకంగా మాట్లాడారు. ప్రయోగశాల స్థాయి పరిశోధన నుంచి వైద్య వినియోగానికి వచ్చే వరకు జరిగే అనేక దశలను వివరించారు. రసాయన శాస్త్రం, జీవశాస్త్రం రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్సలో ముఖ్యమైన మార్పులకు దారి తీస్తాయని పేర్కొన్నారు.

3. డాక్టర్ రఘు (ఎన్ఐటి వరంగల్):
సూర్యశక్తిని సమర్థవంతంగా




వినియోగించుకునే కృత్రిమ ప్రకాశ సంయోగ ప్రక్రియపై ఆయన మాట్లాడారు. ప్రకృతిలో జరిగే ప్రకాశ సంయోగ విధానాన్ని అనుకరించి శక్తిని ఉత్పత్తి చేసే పరిశోధనలు ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. పర్యావరణానికి హాని కలగకుండా భవిష్యత్తులో శక్తి అవసరాలను తీర్చేందుకు ఈ విధమైన పరిశోధనలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వం ఇచ్చిన గడువుకు ముందే వెలుగుమట్ల నిర్వాసితులకు విముక్తి

వెలుగుమట్ల భూదాన్ పేదలకు న్యాయం చేసిన మంత్రులు

భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 11**



బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒకప్రకటనలో వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితుల గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహచర మంత్రి వర్యులతో కలిసి వెలుగుమట్ల నిర్వాసితులకు చట్ట భద్రత కల్పించారని అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసిన నిజమైన ప్రజా ప్రభుత్వం అని , మాట ఇస్తే మడమ తిప్పని ప్రభుత్వం అని అన్నారు.దళారుల ఉచ్చులో చిక్కి గూడు కోల్పోయి చీకట్లో మగ్గుతున్న వెలుగుమట్ల బాధితుల సమస్యను మన జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులను అప్రమత్తంచేసి రాజకీయాలకు తావులేకుండా అత్యంత పారదర్శకమైన సర్వేను పూర్తి చేయించి 412 కుటుంబాలను నిజమైన నిరుపేదలగా గుర్తించి అందులో 311 కుటుంబాలకు ఇంటి స్థలం పట్టాతో పాటు ఇందిరమ్మ ఇంటి మంజూరి, ఇంటి స్థలం ఉన్న 101కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇంటి మంజూరి పత్రాలు అందజేస్తారని అన్నారు తద్వారా 412 కుటుంబాలకు శాశ్వత గృహ యోగం కలగబోతున్నదని అన్నారు. అదే విధంగా పేదలకు అండగా జిల్లా మంత్రులు పేదల రక్తం తాగే దళారి వ్యవస్థపై ఉక్కుపాదం మోపి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా,లంచాలకు తావులేకుండా నేరుగా మంత్రులే బాధితుల చేతికి పట్టాలు ఇవ్వడం జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని,ఇచ్చిన గడువుకు ముందే బాధితులకు న్యాయం జరగడంతో హర్షం వ్యక్తంచేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

# తొండుపల్లిలో స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో నాలుగు అదనపు తరగతి గదులు ప్రారంభించిన లావణ్య శ్రీనివాస్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 11. నీలగిరి వార్త**

రౌండ్ టేబుల్ ఇండియా 118 గారి ఆధ్వర్యంలో తొండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిమ ప్రొడక్షన్. గీత ప్రొడక్షన్. వాలెన్స్ మాలికుల్స్. లేడీస్ సర్కిల్ వారి సౌజన్యంతో నాలుగు అదనపు తరగతులు నిర్మించారు. వీటిని స్థానిక మాజీ కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ గౌడ్. ప్రవీణ్ గౌడ్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో రౌండ్ టేబుల్ ఇండియా 118 వివిధ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రతినిధులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధుకర్. ఉపాధ్యాయుల బృందశీ ముఖ్య అతిథులుగ మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్. పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు అదనపు తరగతి గదుల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు . రౌండ్ టేబుల్ ఇండియా చైర్ పర్సన్ ఉమాంగ్ దాగా హర్ కీర్ కాంత్ ప్రింగ్ పాల్గొన్నారు. వారికి పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు .




# ఘనంగా ఇఫ్తార్ విందు హాజరైన ఎమ్మెల్సీ రహమత్ బేగ్

**శంషాబాద్. మార్చి 11 నీలగిరి వార్త**

శంషాబాద్ పట్టణంలోని అహమద్ నగర్ లో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మజిలీస్ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ పార్టీ ( ఎంఐఎం ) అధ్యక్షుడు హసనుద్దిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్. మాజీ కార్పొరేటర్ ప్రమోద్ అగర్వాల్. మాజీ ఎంపీటీసీ సభ్యుడు నజీముద్దీన్. బాబా తదితరులు పాల్గొన్నారు. హాయ్ హైమద్ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## అనంతపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం

- గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఏఈ మిషన్ భగీరథ ఇంట్రా రవి శంకర్ ఆధ్వర్యంలో
- వాటర్ సప్లయ్ సిబ్బంది సంజీవ్ మరియు రాజులకు శాలువ తో సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికల భాగంగా అనంతపల్లి లో ఓహెచ్ఎస్ఆర్ కార్యక్రమం నిర్వహించినారు మరియు వాటర్ ట్యాంక్ శుభ్రపరచినారు క్లోరినేషన్ చేశారు మరియు అనంతపల్లి పంచాయతీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ పంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఏఈ మిషన్ భగీరథ ఇంట్రా రవి శంకర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున వాటర్ సప్లయ్ సిబ్బంది సంజీవ్ మరియు రాజులకు శాలువ తో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత ఆర్ బ్ల్యూఎస్ హైమద్ భాషా పాల్గొన్నారు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల మనిషి మోహన్ రెడ్డి

- గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు----
- స్వచ్ఛంద సేవకుడు---
- మోహన్ రెడ్డి మరణం ప్రజలకు పార్టీకి తీరని లోటు------
- అంచులు అంచెలుగా ఎదిగిన మోహన్ రెడ్డి...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి మరణించిన వార్త తెలియగానే తన అభిమానులు కార్యకర్తలు ఆర్తనాధాలతో అయోమయంలో పడ్డారు. నిన్ననే మా గ్రామానికి వచ్చి పుట్టినరోజు సంబరాలు గ్రామాలలో సమస్యలను అడిగి చేసుకున్నారని రామారెడ్డి మండలంలో పలు గ్రామాల ప్రజలు కార్యకర్తలు చెప్పుకుంటూ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నా రెడ్డి మోహన్ రెడ్డి జెడ్పిటిసిగా ఉన్నా కానీ ఒక సామాన్య కార్యకర్తగా మరియు అన్ని పార్టీల వ్యక్తులతో సంబంధం ఉన్నటువంటి వ్యక్తి మోహన్ రెడ్డి. మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారం లో చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి ఎంతోమందికి ఉపాధి కల్పించినటువంటి మంచి నాయకుడు కోల్పోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఒక మంచి సైనికుడుగా రామారెడ్డి మండలానికి ఒక ఆప్తుడుగా



ప్రభుత్వ సలహాదారు గౌరవనీయులు షబ్బీర్ అలీ గారితో మండలం సమస్యనే కాకుండా జిల్లా సమస్యలు కూడా ఎప్పటికి అప్పుడు చెబుతూ ప్రతినిత్యం ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి మన మోహన్ రెడ్డి. ముఖ్యంగా మోహన్ రెడ్డి గారికి ఒక మంచి అలవాటు ఉండేది ఎవరైనా చనిపోయినారు అని అంటే వారికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే ఆపద్బాంధవుడు. జెడ్పిటిసి గా గెలవగానే రామారెడ్డి లో వైకుంఠ రథాన్ని తన తల్లిదండ్రుల పేరు మీద గ్రామానికి అందజేశారు. అలాంటి చనిపోవడం చాలా బాధాకరం పల్లెల్లో తండాలలో పట్టున్న నాయకుడు ప్రజల గుండెల్లో నిలిచిన



నాయకుడు మన మోహన్ రెడ్డి అన్న. అన్న రామారెడ్డి మండల ప్రజలలో నే కాకుండా కామారెడ్డి జిల్లా లో ఒక స్థానం సంపాదించినటువంటి వ్యక్తి వి. రాజకీయంలో తక్కువ సమయంలో వచ్చి మంచి పేరు సంపాదించుకున్నటువంటి మహానుభావుడవు మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి. కులమతాలకు అతీతంగా మీ సమస్య ఉన్న ఆ సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరించే దిశగా అడుగులు వేసిన వ్యక్తి మీరన్న. మీ మరణం ఒక్క కాంగ్రెస్ పార్టీకే కాకుండా అనేకమంది అనాధలకు నిన్ను నమ్ముకున్నటువంటి కార్యకర్తలకు తీరని లో. కానీ నీ జ్ఞాపకాలు చిరస్థాయిగా మీయొక్క నవ్వుతూ మాట్లాడే వ్యక్తిత్వం మీరు ఈ వ్యక్తి కనబడిన ఏ పార్టీ వ్యక్తి కనబడిన నవ్వుతూ నవ్విస్తూ సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లే వ్యక్తి నీవన్న. నీవు మా ముందు లేకున్నా మీరు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయి చిరంజీవిగా మీకు స్థానం ఉంటుందన్న. మనసున్న మహారాజు మన నా రెడ్డి మోహన్ రెడ్డి అన్న జోహార్ మోహన్ రెడ్డి అన్నగారికి. ఇట్లు రామారెడ్డి మండల ప్రజలు మరియు జిల్లా పరిషత్ మీ ఆత్మీయ సోదరులు. మీ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ మీకు మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాము.

## కళ్యాణి గ్రామంలో మహిళా సమాఖ్య భవన ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి పాలభిషేకం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామంలో ఈరోజు మహిళా సమాఖ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ భవనాన్ని నిర్మించడం పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

**ముఖ్య విశేషాలు:**

కృతజ్ఞతగా పాలాభిషేకం: మహిళా సమాఖ్య భవన ఏర్పాటుకు కృషి చేసిన గౌరవ శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ రావు కి, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా మహిళా అధ్యక్షురాలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.
– మహిళల హర్షం: తమ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా భవనాన్ని కేటాయించినందుకు మహిళలు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
– పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న గారికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము." – కళ్యాణి గ్రామ మహిళలు



## పదో తరగతి విద్యార్థులకు పరీక్ సామాగ్రి పంపిణీ ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు 'నరేష్ పికె' అన్నాసాగర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

"మన మహనీయులే మనకు స్ఫూర్తి – విద్యే ప్రగతికి మూలం" అనే నినాదంతో గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్నాసాగర్ గ్రామ యువకుడు నరేష్ పికె చేస్తున్న కృషి అభినందనీయం. గత ఆరు సంవత్సరాలుగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందిస్తూ, వారిలో స్ఫూర్తిని నింపుతూ వస్తున్న నరేష్, ఈ ఏడాది కూడా తన సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు.

విజయ స్ఫూర్తి – సామాగ్రి పంపిణీ

బుధవారం స్థానిక అన్నాసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పదో తరగతి విద్యార్థుల 'ఫేర్వెల్ పార్టీ' (వీడ్కోలు వేడుక) కి నరేష్ పికె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2021 నుండి నేటి 2026 వరకు సాగుతున్న ఆనవాయితీని కొనసాగిస్తూ, పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థికి:

– ఎగ్జామ్ ప్యాడ్స్
– పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు
– ఎరేజర్లు, షార్ప్నర్లు
– హాల్ టికెట్ కవర్లు

మొదలైన సామగ్రిని పంపిణీ చేశారు.

మహనీయుల బాటలో పయనించాలి

ఈ సందర్భంగా నరేష్ పికె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు:"గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదిగినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా లక్ష్యం వైపు సాగాలి. మీ ప్రయాణంలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించడానికి స్వామి వివేకానంద, ఏపీజే అబ్దుల్ కలాం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులను



స్ఫూర్తిగా తీసుకోవాలి. కేవలం చదువుతోనే ఆగకుండా, సమాజ సేవలో కూడా భాగస్వాములు కావాలి."

**ప్రముఖుల ప్రశంసలు**

వరుసగా ఆరో ఏడాది కూడా విద్యార్థులకు అండగా నిలుస్తున్న నరేష్ ఉదారతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఘ్నేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం పాఠశాలకే కాకుండా గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కొడిచెర్ల శివారులో పచ్చి మిర్చి తోట పరిశీలించిన ఏ పీ డి భారతి తోటను పరిశీలించారు

**కోటగిరి/పతంగల్, మార్చ్ 11, నీలగిరి వార్త ప్రతినిధి.**

పోతంగల్ మండలంలోని కొచ్చర్ల శివారులో మిర్చి తోటను పరిశీలించి సకాలంలో పంట పరిసలను ఏపీ డి హార్టికల్చర్ భారతి బుధవారం పంటను పరిశీలించారు కెవికె సాయి చరణ్ , హార్టికల్చర్ ఆఫీసర్ వహీద్ వైరస్ రాకుండా వాడిన మందుల గురించి అడిగి తెలుసుకున్నారు తోట యజమాని వర్ణిశంకర్ కొన్ని సంవత్సరాలుగా పచ్చిమిర్చి సాగు చేస్తూ లాభసాటిగా మిర్చి తోట లాభాలలో ఉన్నాయని కొడిచర్ల గ్రామ ప్రజలు ఈ సదస్సులో పాల్గొన్నారు పచ్చిమిర్చిలను సాగు చేసే విధానంపై రైతులు అవగాహన సదస్సు మరియు రైతులకు తెలియజేశారు మిర్చి తోట పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కోచర్ల సర్పంచ్ కవిత ఇరువంత్ ,వర్ని శంకర్, మాజీ సర్పంచ్ పచ్చిమిర్చి సాగుపై ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తూ మిర్చి పంటపై రైతులకు అవగాహన కల్పించిన వర్ని శంకర్ కు రైతులు అభినందనలు తెలియజేశారు మరియు హెచ్ ఓ వహీద్, ఎల్లవేళలో తోటమాలి రైతులకు అందుబాటులో ఉంటూ సేవ అందించినందుకు వర్ణిశంకర్ రుద్రూర్ సైన్స్ విజ్ఞాన కేంద్రం రుద్రూర్ హెచ్ ఓ అభినందనలు తెలియజేశారు కోడిచెర్ల కాంగ్రెస్ అధ్యక్షులు మేత్రి నగేష్, నాగేష్, అంగర్గా ఇరుగొండ, తదితరులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ విషయమై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఆర్ఓబి ల నిర్మాణం విషయమై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డి పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కై ాాదీూా (అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్) విస్తరణ కింద ఓరియంటల్ పాఠశాల నుండి దర్శన్ థియేటర్ ముందు వరకు అభివృద్ధి చేయాలని దాని కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్ర రైల్వే మంత్రి కి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. అలాగే పాత రైల్వే క్వార్టర్ లను తొలగించి కొత్తగా వివేకానంద కాలనీ వైపు నిర్మించాలని, అలాగే స్టేషన్ రోడ్ వైపు ఉన్న రైల్వే భవనాలు వివేకానంద కాలనీ వైపు నిర్మించాలని అలాగే నూతన రైల్వే భవనం మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కి సంబందించిన ప్లాన్స్ పూర్తి అయ్యాయని మంత్రి నుండి సానుకూల స్పందన వచ్చిందని వాటి నిర్మాణానికి ప్లాన్స్ పూర్తి చేసి ప్లాన్స్ డిపార్ట్మెంట్ నుండి కనస్ట్రక్షన్ డిపార్ట్మెంట్ పంపారని త్వరలోనే నిధులు కేటాఇస్తూ అనుమతులు కూడా ఇస్తామని కేంద్ర రైల్వే మంత్రిగారు స్వయంగా తెలిపారు. అంతే కాకుండా జిల్లా కేంద్రంలో మూడు చోట్ల ఆర్ ఓ బి రోడ్ ఓవర్ బ్రిడ్జి ల ఏర్పాటు చేయాలని గతంలో చేసిన వినతులకు స్థల పరిశీలన, జాయింట్ ఇన్స్పెక్షన్ సాయిల్ టెస్టింగ్ అన్ని త్వరలో పూర్తి చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభమై రెండు సంవత్సరాల లోపు పనులు పూర్తి



చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఈ విషయంలో తనకు పూర్తిగా సహకారం అందిస్తున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ విషయంలో సహకరించిన మాజీ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల కి శాసన సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్

- ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ
- వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి11 నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 'రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ వంటి తాగునీటి పథకాల కోసం అవసరమైన విద్యుత్ సరఫరాను ఈ సంస్థ నిర్వహించనుంది. అలాగే హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఊఓచాః) అవసరాలకు కూడా విద్యుత్ అందించే బాధ్యత ఈ సంస్థపై ఉంటుంది. ఈ సంస్థ ద్వారా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్‌ల నిర్వహణ వంటి పనులు చేపడతారు. అదేవిధంగా విద్యుత్ వినియోగాన్ని లెక్కించడం, మీటర్ల నిర్వహణ చేయడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం వంటి బాధ్యతలను కూడా ఈ సంస్థ నిర్వర్తిస్తుంది. కొత్త సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు సభ్యులుగా ఉంటారు.

# పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత.నూతన కానిస్టేబుళ్లను అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలి. విధుల్లో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి. సెక్షన్ ఇన్చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ దిశానిర్దేశం.జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సెక్షన్ ఇన్చార్జిల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును మెరుగుపరచడం మరియు పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సెక్షన్ ఇన్చార్జిలతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, స్టేషన్లలో పిటిషన్ మేనేజ్‌మెంట్ సకాలంలో జరుగుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా పని విభజన జరగాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెక్షన్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ఏకరూప నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే బాధితులకు సమయానికి న్యాయం అందడం అత్యంత ముఖ్యమని ఎస్పీ నొక్కి చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, తక్షణ




పరిష్కారం అందించేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత పాటించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా సీనియర్ సిబ్బంది తమ అనుభవాన్ని ఉపయోగించి కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సరైన మార్గదర్శకత్వం అందించి వారిని ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతిరోజు విధులకు హాజరయ్యే ముందు ఆ రోజు చేయాల్సిన పనులను సరైన ప్రణాళికతో సిద్ధం చేసుకుంటే పని ఒత్తిడి తగ్గి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, పీసీఆర్ సీఐ నరేష్, జిల్లాలోని వివిధ సెక్షన్ ఇన్చార్జిలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహిళల్లో ప్రాణాంతకమైన గర్భాశయ క్యాన్సర్‌ను ఆదిలోనే అరికట్టేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. మొదటి విడతగా 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ టీకాలను అందిస్తున్నారు.

## 95 శాతం రక్షణ.. భయం వద్దు!

ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా 95 శాతం రక్షణ లభిస్తుందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు నిరూపించాయని తెలిపారు. ఈ వాక్సిన్ పూర్తిగా సురక్షితం అని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు, భయాలు పెట్టుకోకుండా తమ పిల్లలకు ఈ టీకా వేయించాలని కోరారు. ఆదివారం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు సుమారు 17 మంది బాలికలకు విజయవంతంగా వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.


## విస్తరించనున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ

ప్రస్తుతం జిల్లాలో ఈ వ్యాక్సినేషన్ సేవలు కామారెడ్డి మరియు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి అని అయితే వచ్చే నెల నుండి ఈ ప్రక్రియను జిల్లాలోని అన్ని మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విస్తరించనున్నట్లు అధికారులు ప్రకటించారు. తద్వారా గ్రామీణ ప్రాంత బాలికలకు కూడా ఈ సేవలు చేరువ కానున్నాయి అని తెలిపారు. ఇట్టి




కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అధికారులుఈ కార్యక్రమంలో అఖిల్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, శ్యామల, ఏఎన్ఎంలు విమల, బాలరాజవ్వ తదితరులు పాల్గొని వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.గర్భాశయ క్యాన్సర్ అనేది రాకముందే నివారించదగ్గ వ్యాధి. టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యల నుండి ఆడపిల్లలకు రక్షణ కల్పించవచ్చు.

# నూకలమర్రి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రూరల్ నూకలమర్రి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల యందు 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాఠశాల హెడ్మాస్టర్ బూర సదానందం మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి కలిసి చదువుకున్న మనము ఈరోజు వీడ్కోలు కార్యక్రమం తర్వాత 10వ తరగతి పూర్తిచేసుకునే ముందుకు సాగడం జరుగుతుంది .గత ఐదారు సంవత్సరాలుగా వారి యొక్క అనుభవాలను, తీపికలను జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం జరిగింది. సందర్భంగా కల్చర్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ 100% పాస్ అవుతారని నమ్మకం ఉంది. పాసైన తర్వాత తల్లిదండ్రు యొక్క కలలను, ఉపాధ్యాయుల యొక్క లక్ష్యాలను, విద్యార్థుల నెరవేర్చాలని తద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అశోక్, అఫ్జల్ బియ్యాని, గణేష్ రజిని,మహేష్, జ్యోతి, వెంకటేష్ కమలాకర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక , రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి అభినందించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటి బచావో బేటి పడావో, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు మహిళల సాధికారతకు దోహదపడుతున్నాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి నాయకత్వ పాత్రలు పోషించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, వ్యవస్థాపకత , సామాజిక సేవ వంటి విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళల హక్కులు, భద్రత , అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ప్రమీల, బిచ్కుంద మున్సిపల్ చైర్‌పర్సన్ సీమా సెట్‌కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, డిపిఆర్ఓ తిరుమల, డీఎం రమ్య, ఐసిడిఎస్ సిడిపిఒలు, సూపర్వైజర్లు, అడిషనల్ డీఆర్‌డిఓ విజయలక్ష్మి, సిడబ్ల్యుసి సభ్యురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్, బాల రక్షాభవన్ అధికారి స్రవంతి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్, సఖి సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు.











# జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసాన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసాన కార్యక్రమం నిర్వహించినారు మరియు పిల్లల కు సంబంధించిన పౌష్టికాహారాలను అందించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శోభారాణి ఆయా విజయ గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లారం అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసాన శ్రీమంతాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మల్లారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున మల్లారం సర్పంచ్ అర్పితా రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రాసన మరియు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శారద ఏఎన్ఎం పద్మ కవిత మరియు అంగన్వాడి టీచర్ ఉమరాణి ఏఎల్ఎంఎస్సీ కమిటీ ఛైర్మన్ అక్షిత వార్డు సభ్యులు సుజాత వసుందర ఆశ వర్కర్ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తల్లులు ఆయా సరోజన తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు అంగన్వాడీ టీచర్ల సన్మానం

- ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అంగన్వాడి టీచర్లు ఆత్మీయ సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పుల్కం రాజును వేములవాడ మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలను, వసతుల కల్పన గురించి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై పుల్కం రాజు సానుకూలంగా స్పందిస్తూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి మరియు టీచర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని అన్ని అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# ముస్సిపల్ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ






**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రతి ఒక్కరు గుర్తించి వారిని గౌరవించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర అన్నారు. కొవ్వూరు పురపాలక సంఘం నందు బుధవారం కొవ్వూరు పురపాలక సంఘం చైర్పర్సన్, భావన రత్నకుమారి ఆధ్వర్యంలో మున్సి పల్ పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి 2020-21 సంవత్సరమునకు బట్టలు, కొబ్బరి నూనె, రిన్ సబ్బులు చెప్పులు పంపిణీ మరియు వివిధ వార్డుల్లో ఐరన్ డస్ట్ బిన్లను ఏర్పాటు చేయు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు. 55 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సుమారు రు 5 లక్షల విలువైన నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీ పేరాబోతుల రాజశేఖరం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సేవలు ప్రతి ఒక్కరు గుర్తించి వారిని గౌరవించాలని ప్రతి సంవత్సరం నిత్యవసర వస్తువులు అందచేస్తామని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి పారిశుధ్య కార్మికులు సేవలు కీలకమని కొనియాడారు.

ఎమ్మెల్సీ రాజశేఖర్ మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి కొవ్వూరు పట్టణం పరిశు భ్రంగా ఉండడానికి పారిశుద్ధ్య కార్మికులు సేవలు అభినందనమని వివిధ వార్డులలో కొత్త ఐరన్ డస్ట్ బిన్లలను ఏర్పాటు చేస్తున్నామని పారిశుద్ధ్య కార్మికులు పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని కౌన్సిలర్, పిల్లలమర్రి మురళి కృష్ణ బొండాడ సత్యనారాయణ , బిజెపి నాయకులు బి ముత్యాలరావు జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య కొప్పాక జవహర్ ,, వరిగేటి సుధాకర్ వేల్పూరి శ్రీను బర్ల శ్రీను , బొంత శ్యామ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం

**కొవ్వు రు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రభుత్వ బడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా బుధవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ను యుటిఎఫ్ నాయకులు బృందం ఊరి బడిని కాపాడుకుందాం అనే కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ వేసవి సెలవుల్లో స్కూల్ తెరిచే వరకు ప్రతిరోజు పాఠశాలను విడిచిన తరువాత గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ విద్య ఆవశ్యకతను తల్లిదండ్రులకు చెప్పి విద్యార్థులను స్కూల్లో చేర్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ భాష, . తెలిపారు ఈ సందర్భంగా ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఉచిత విద్య అందించాలంటే ప్రభుత్వ బడుల మనుగడను కాపాడు డుకోవలసిన బాధ్యత అందరి మీద ఉందని ఆయన అన్నారు ఈ సందర్భంగా తనను కలిసిన యుటిఎఫ్ బృందానికి ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీ పారాబోతుల రాజశేఖరం అభినందనలు తెలియజేశారు. మిగతా యూనియన్లు, స్వచ్ఛంద సంస్థలనాయకులు రాజకీయ నాయకులు కూడా ప్రభుత్వ బడిన రక్షించుకునే కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని బీ ముత్యాలరావు పి మురళీకృష్ణ బి సత్యనారాయణ యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు పీ వీ.రవికుమార్ జిల్లా కార్యధర్శి కే శ్రీనివాసన్, కె ఏడుకొండలు ం శ్రీధర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# పకృతి వ్యవసాయ విధానాన్ని అమలులోకి తేవాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండల సమాఖ్య కార్యాలయ మందు మండల స్థాయి కన్వర్జేన్స్ మరియు సమాఖ్య ప్రత్యేక సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధివిధానాలు గురించి ఆరోగ్యం గురించి ప్రకృతి పద్ధతిలో పండించిన పంటలు గురించి వివరించారు. డిఆర్డిఏ ఏపిఎం నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారం తినడం వల్ల వచ్చే లాభాల గురించి వివరంగా చెప్పడం జరిగింది అదేవిధంగా ఏపీఎం కె.వి నిర్మల కుమారి మాట్లాడుతూ సంఘాలలో అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని చెప్పడం జరిగింది. హార్టికల్చర్ ఆఫీసర్ సుధీర్ మాట్లాడుతూ మహిళలకు ఉపయోగపడే వివిధ స్కీం గురించి కూరగాయలు పంటలు గురించి వివరంగా తెలియ చేయడం జరిగింది ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మీ మాట్లాడుతూ సప్త సూత్రాలు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహార పదార్థాల గురించి అవి ఎక్కడ నుంచి సరఫరా చేయబడతాయి అనేది వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు, వీవోఏ లు,ఎఫ్ పి ఓ బోర్డ్ డైరెక్టర్లు,మండల సమైక్య సిబ్బంది,ఎఫ్ పి ఓ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఏఎన్ఎంలు హెల్త్ సెక్రటరీ సమస్యలపై సమావేశం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఏఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీల సమస్యలపై మార్చి 13న రాజమహేంద్రవరం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని,ఈ సమావేశానికి ఐక్యవేదికలోని సంఘాల నాయకులు, అభ్యుదయవాదులు, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులను హాజరు కానున్నారని, కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలం లోని అన్ని పిహెచ్సీలు మరియు సచివాలయాల నుండి హెల్త్ సెక్రటరీస్, ఏఎన్ఎంలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తాళ్లపూడి పి.ఎచ్.సి ఆవరణలో మండలం లోని ఏ.ఎన్.ఎం ల విస్తృత సమావేశం కృపావరం అధ్యక్షతన బుధ వారం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వూరు తాలూకా శాఖ కార్యదర్శి అమరావతి మాట్లాడుతూ, సచివాలయాల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ సెక్రటరీస్ మరియు ఏఎన్ఎంలపై తీవ్రమైన పని భారం, ఒత్తిడి కొనసాగు తొందని, రాష్ట్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, సచివాలయాల్లో ఇతర విధులకు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఏఎన్ఎంల కు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. అయితే జిల్లాల్లో ఈ ఉత్తర్వులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల తీవ్రమైన పని భారం ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి, అధికారులకు పలు మార్లు ప్రాతినిధ్యాలు ఇచ్చినా సమస్యకు ఇంకా శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. మార్చి 13వ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు రాజమహేంద్రవరం బొమ్మూరు లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.ఎం.అండ్.ఎచ్.ఓ కార్యాలయం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.



# మానవతా ఆధ్వర్యంలో గైడెన్స్ ప్రోగ్రాం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేగేశ్వరపురం హైస్కూల్లో బుధవారం కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాంలో 10వ తరగతిలోకి వచ్చిన విద్యార్థులకు ఆరుగురికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి అందజేశారు తైలం పోష రావు 55 మంది విద్యార్థులకు ఫైల్స్ అందజేయడం జరిగింది అనంతం సాయి మోటివేషన్ క్లాస్ చెప్పడం జరిగింది మరియు ఆయన తన సొంత ఖర్చులతో పిల్లలందరికీ 55 పెన్నులు పంచడం జరిగింది స్కూలుకి మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ రావు ఒక మెడికల్ కిట్ అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు నెహ్రూ మరియు బాలమణి స్కూల్ సిబ్బంది మానస సభ్యులు బాధ్యులు పాల్గొన్నారు.



# జిఎస్ రావుని మర్యాద పూర్వకంగా కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్ లో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు తండ్రి కొవ్వూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యుడు మరియు మాజీ పీసీసీ అధ్యక్షుడు ప్రముఖ కాపు నాయకులు జిఎస్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నిడదవోలు నియోజకవర్గం పరిశీలికలు గిరిజాల బాబు, వైఎస్ఆర్సిపి ఎన్నారై వింగ్ నాయకుడు పసుపులేటి వీరభద్రరావు(బద్రి). ఈ సందర్భంగా తోట రామకృష్ణ గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి రాజకీయ గురువు ఆశీస్సులు అందుకునట్టు తెలిపారు.



# బొత్స సత్యనారాయణ పరామర్శించిన వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి హైదరాబాద్ లో లాకో హిల్స్ స్వగృహంలో రీజినల్ కోఆర్డినేటర్ బొత్ససత్య నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నిడదవోలు నియోజకవర్గం పరిశీలికలు గిరిజాల బాబు, వైయస్సార్సీపి ఎన్నారై వింగ్ నాయకుడు పసుపులేటి వీరభద్రరావు(బద్రి),.



# నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవు తహాశీల్ధార్ లక్ష్మీ లావణ్య

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో ఇసుక తవ్వకాలు, రవాణా విషయం లో ప్రభుత్వ నిబంధనలు పాటించ కుంటే కఠిన చర్యలుంటాయని తహాశీల్ధార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. ఆమె మండలంలో గల బోట్స్ మెన్ సొసైటీ ఇసుక ర్యాంప్ లను సందర్శించి వీరికి గల వర్క్ ఆర్డర్ లను, వారి వద్ద గల అనుమతులను పరిశీలించారు. లోడ్ అయిన ప్రతి వెహికల్ కి టార్పాలిన్ కట్టాలని, ప్రతి వెహికల్ కి బిల్ ఇవ్వాలని, రవాణా సమయం లో వాహనాల నుండి రోడ్లపై జారీ పడ్డ ఇసుకను ఏరోజుకు ఆరోజు శుబ్రం చేయాలని ఆదేశించారు. తహాశీల్ధార్ తో పాటు ఆర్.ఐ. రామకృష్ణ హాజరయ్యారు.



# 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## - వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి

**తిరుమల,మార్చి11 నీలగిరి వార్త ప్రతినిధి**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరిం చుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.




# ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్ మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

## ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకూరుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఎకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్' మరియు 'కల్కి 2' వంటి భారీ ప్రాజెక్టులతో ఎంతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబో ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ ఇద్దరి కలయికతో ఒక డిఫరెంట్ సినిమాను చూడవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు.



## పొరపాటు కామెంట్స్ మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి- మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.

## జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ ఏక్ దిన్ ట్రైలర్ విడుదల


బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.






## సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ






## త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం నటి ఖుష్బూ కామెంట్

తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకొచ్చింది.